# ఘనంగా విజయదశమి



మార్వాడి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి-ప్రతిమారెడ్డి దంపతులు


పరిగి, అక్టోబర్ 24: పరిగి పట్టణంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం విజయదశమి పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సిద్ధాంతి పార్థసారథి జమ్మికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ఒకరికొకరు జమ్మి ఆకులు ఇచ్చుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. అనంతరం రావణ దహనం నిర్వహించారు. పట్టణ శివారులో మార్వాడి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి-ప్రతిమారెడ్డి దంపతులు పాల్గొ న్నారు. పట్టణంలో జరిగిన దసరా ఉత్సవాలలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలలో ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి సతీమణి ప్రతిమారెడ్డి పాల్గొన్నారు.

**కులకచర్ల:** మండల పరిధిలోని బండవెల్కిచర్ల శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు వాహనాలకు పూజలు చేయించుకున్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో సాయంత్రం శమీపూజ నిర్వహించి అలైబలై కార్యక్రమం నిర్వహించారు. కాగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి చీర, ముక్కు పుడకకు నిర్వహించిన వేలం పాటలో కులకచర్ల గ్రామానికి చెందిన నీరటి ఆంజనేయులు, నీరటి భాగ్యమ్మ, నీరటి సంజీవ్, సతీష్ వారి కుటుంబసభ్యులు రూ.72,011లకు దక్కించుకున్నారు.



పరిగి: శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్, పట్టణ ప్రముఖులు

**దోమ :** మండల పరిధిలోని అయినాపూర్, పాలేపల్లి, దోమ, కొండాయపల్లి, బడెంపల్లి, దాదాపూర్,శివారెడ్డిపల్లి,దొంగఎన్కెపల్లి తదితర గ్రామాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, నాయకలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



కులకచర్ల: అమ్మవారి ముక్కుపుడక, చీరను వేలంలో రూ. 72,011కు దక్కించుకున్న నీరటి ఆంజనేయులు కుటుంబసభ్యులు

## యువకులు క్రీడల్లో రాణించాలి



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న మఠం రాజశేఖర్

కులకచర్ల, అక్టోబర్ 24: యువకులు క్రీడల్లో రాణించాలని చౌడాపూర్ మండల బీఆర్‌ఎస్ నాయకుడు, మందిపల్ సర్పంచ్ తనయుడు మఠం రాజశేఖర్ అన్నారు. మంగళవారం చౌడాపూర్ మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో దసరా నవ రాత్రి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంటును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల అభిరుచిని కనబర్చాలన్నారు. క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మొదటి బహుమతి మూడువేలు ఇచ్చినట్లు తెలిపారు. రెండవ బహుమతి బోయిని చిన్నయ్య, టోర్నమెంటుకు సౌండ్ సిస్టమ్‌ను గ్రామ ఉపసర్పంచ్ సునిత బాల్‌రాజ్ అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్‌నాయకులు శివకుమార్, చెన్నయ్య, నర్సింహులు, కేశవులు, ఉపాధ్యాయులు కృష్ణ, ప్రసాద్, చంద్రకాంత్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఉద్యోగం వచ్చిన యువకుడికి ఎమ్మెల్యే సన్మానం

పరిగి, అక్టోబర్ 24: పరిగి మండలం లక్నాపూర్ గ్రామానికి చెందిన సంజీవ్‌కు ఏఆర్ కానిస్టేబుల్ ఉద్యోగం రావడంతో ఆయనను ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి మంగళవారం అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం అరవిందరావు, బీఆర్‌ఎస్ నాయకులు ఆర్.ఆంజనే యు లు, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు పక్కా భవనాలు

- 41 పంచాయతీలకు రూ.20 లక్షల చొప్పన రూ.8.20 కోట్లు మంజూరు
- నాలుగు జీపీ భవనాల నిర్మాణం పూర్తి





నూతనంగా నిర్మించిన రేగడిమైలారం జీపీ భవనం

బొంరాస్‌పేట, అక్టోబర్ 24 : ఏళ్ల తరబడి పక్కా భవనాలు లేని గ్రామ పంచా యతీలకు ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మించాలని నిర్ణయించి నిధులు మంజూరు చేసింది. ఉమ్మడి బొంరాస్‌పేట మండలంలో 47 గ్రామ పంచాయతీలు ఉండగా 41 గ్రామాలకు పక్కా భవనాలను మంజూరు చేసింది. పంచాయతీరాజ్ శాఖ ద్వారా 23, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 18 గ్రామ పంచాయతీ భవనాలు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి రూ.20 లక్షల చొప్పున రూ.8.20 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో గౌరారం, నాగిరెడ్డిపల్లి, చౌదర్‌పల్లి, రేగడిమైలారం గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తయింది. మిగిలిన చోట నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మండలంలో 2019కు పూర్వ 24 గ్రామ పంచాయతీలు ఉండగా 500 జనాభా దాటిన తండాలను ప్రభుత్వం గ్రామ పంచాయతీలుగా ప్రకటించడంతో మండలంలో కొత్తగా 23 గ్రామ పంచాయతీలు ఏర్పాటయ్యాయి. వీటిని కలుపుకుని జీపీల సంఖ్య 47కు చేరింది. కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలతో పాటు పాత గ్రామ పంచాయతీలలో చాలా చోట్ల పక్కా భవనాలు లేక సమావేశాలు నిర్వహించుకోవడానికి, రికార్డులు భద్రపరుచుకోవడానికి ఇబ్బందులు ఉండేవి. కొత్తగా ఏర్పాటైన గ్రామ పంచాయతీలలో జీపీ భవనాలను అద్దెకు తీసుకుని సమావేశాలు నిర్వహించేవారు. వీటిని గుర్తించిన ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలని నిర్ణయించి మంజూరు చేసింది. నిధులు కూడా మంజూరు చేయడంతో పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. గ్రామ పంచాయతీలకు పక్కా భవనాలు మంజూరు కావడం పట్ల సర్పంచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



నిర్మాణంలో ఉన్న లింగన్‌పల్లి జీపీ భవనం

### ఇబ్బందులు తొలగిపోయాయి



గ్రామ పంచాయతీకి కొత్త భవనం నిర్మించడంతో ఇబ్బందులు తొలగిపోయాయి. పాత భవనం ఉన్నప్పుడు ఇరుకుగా ఉండేది. సమావేశాలు నిర్వహించుకోవాలన్నా ఇబ్బంది ఉండేది. కొత్త భవనంలో సర్పంచ్‌కు, కార్యదర్శికి ప్రత్యేకంగా గదులు, మీటింగ్ హాల్ నిర్మించారు. భవన నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేయడంతో నిర్మాణం పూర్తి చేసి పాలన కొనసాగిస్తున్నాం.

-రాజేశ్వరి, రేగడిమైలారం సర్పంచ్

### ప్రభుత్వం పెద్దపీట వేసింది



గ్రామాల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. స్వంత భవనాలు లేని గ్రామ పంచాయతీలకు, శిథిలావస్థకు చేరిన గ్రామ పంచాయతీలకు స్వంత భవనాలు మంజూరు చేసింది. కొత్తగా ఏర్పాటైన జీపీలకు స్వంత భవనాలు లేక సమావేశాలు నిర్వహించడానికి సర్పంచ్‌లు ఎన్నో ఇబ్బందులు పడ్డారు.

- చాంద్‌పాషా, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు

## గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రామకృష్ణ

ధారూరు/ కోట్‌పల్లి అక్టోబర్ 24: గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ధారూరు సీఐ రామకృష్ణ తెలిపారు. మంగళవారం ధారూరు పోలీస్ స్టేషన్‌లోని సీఐ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జి ఎస్‌ఐ ప్రశాంత్ వర్ధన్ వారి బృందం, కోట్‌పల్లి ఎస్‌ఐ స్రవంతి, తన సిబ్బందితో కలిసి మోత్కుపల్లి గ్రామంలో గంజా యిని అమ్ముతున్న పాండురంగారెడ్డి అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతడి వద్ద 10కిలోల గంజాయి, 800 గ్రాముల గంజాయి విత్తనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారూరు ఎస్‌ఐ సంతోష్‌కుమార్, కోట్‌పల్లి ఎస్‌ఐ స్రవంతి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారా స్వాధీనం.. కేసు నమోదు





యాలాల్, అక్టోబర్ 24: తాండూరు మండలం ఖాంజాపూర్ గేటు సమీపంలో మంగళవారం పెద్దేముల్ మండలం నీలిగడ్డ తండాకు చెందిన ముదావత్ రాకేశ్ అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పోలీసు లు విచారించగా ప్లాస్టిక్ బాటిళ్లలో నాటు సారా ఉన్నట్లు గుర్తిం చారు. మొత్తం 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపారు.

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Banavath Harya Nayak S/o Banavath Badrya Nayak, age 48 years, Occ: Business, R/o H.No.4-4, Eranayak Thanda, Gadsingapur, KV Ranga Reddy Dist., **Applicant / Borrower,** Smt. Banoth laxmi W/o Banoth Harya Naik, age 40 years, Occ: Housewife, R/o H.No.4-4, Eranayak Thanda, Gadsingapur, KV Ranga Reddy Dist. గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Open residential plot No.3 admeasuring 100 Sq.Yrds., out of Sy.No. 105/A, situated at Lower Tank Bund, locally known as Ananda Nilayam, Tandur Municipality, Vikarabad Dist., which is bounded as under; **East:** Open Plot, **West:** 25 Ft wide Road, **North:** Plot No.2, **South:** Plot No.4

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

**బహిరంగ ప్రకటన**

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Avuti Chandrashekar S/o Avuti Siddhappa, age 42 years, Occ: Business, R/o H.No.2-43, Ravulapalli Village, Kodangal Mandal, Vikarabad Dist., **Applicant / Borrower** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

***SCHEDULE OF THE PROPERTY***

Open residential plot admeasuring 193.33 Sq.Yrds., out of Sy. No. 61/u2, situated at Ravulaplli Village, Kodangal Mandal, Vikarabad Dist., which is bounded as under; **East:** 20 ft Road, **West:** Remaining plot of Vendor, **North:** Plot of G. Ananthappa,**South:**Doultha bad R&B Road.

**MALLIKARJUN** B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742